మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



## మిరుదొడ్డిలో రైతు ఆత్మహత్య

**మిరుదొడ్డి, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో తన భూమి తనకు దక్కకుండా పోతుందని మనస్థాపానికి గురైన ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన మద్దెల కిష్టయ్య(73) అనే రైతు 30 ఏళ్లుగా భూమిలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారని తెలిపారు. 1452 సర్వే నంబరులో 7 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి 30 యేండ్ల కింద కొనుగోలు చేసి వ్యవసాయం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ధరణి పోర్టల్‌తో తన భూమి తనకు దక్కకుండపోతుందని.. ఈ క్రమంలో తనకు తెలియకుండనే అట్టి భూమిని మరో కొందరికి విక్రయించారన్న బెంగతో మనస్థాపానికి గురై 17న వ్యవసాయ బావి వద్ద రసాయన గుళికలు మింగి అపస్మారక స్థితిలో పడిపోయారు. దీంతో కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం సిద్దిపేటకు తరలించారు. చికిత్స పొందుతూ కిష్టయ్య మృతి చెందినట్లు తెలిపారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నత్నాయపల్లిలో ఘనంగా శ్రీమల్లికార్జునస్వామి జాతర

**నర్సాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నత్నాయపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి జాజాల దుర్గయ్య తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాల్లో బాగంగా శనివారం గంగ పటం కార్యక్రమం ఘనంగా జరుగగా ఆదివారం శ్రీ మల్లిఖార్జుపస్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అంతేగాక అగ్నిగుండాలు, బోనాలు ఊరేగింపు ఎంతో భక్తి శ్రద్ధలతో, నియమ నిస్టలతో జరుపుకున్నారు అయితే సోమవారం శ్రీ మల్లికార్జునస్వామికి నాగవెల్లి కార్యక్రమాన్ని నిర్వమిస్తున్నట్లు తెలిపారు.కాగా మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లికి ఏడంత్రాల బోనం, బోనాల ఊరేగింపు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ మేరకు ఈ మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలకు పరిసరా గ్రామాలనుండి భక్తులు ,ప్రజలు అధిక సంఖ్యలో తరిలి వచ్చి ఆ మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్నారు.వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి పెట్టడం జరిగదందని దుర్గయ్య తెలిపారు.

## పెండింగ్ ప్రాపర్టీ టాక్స్‌ను వెంటనే చెల్లించాలి

### -అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

**మెదక్ అర్బన్, జనవరి 22 ప్రభాతవార్త:** మున్సిపల్ పట్టణ పరిధిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ భవనాలు, కేంద్ర ప్రభుత్వ భవనాల అధికారులు పెండింగ్ ప్రాపర్టీ టాక్స్‌ను వెంటనే చెల్లించవలసిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట మున్సిపల్ ప్రాంతాల పరిధిలో ఉన్న ప్రభుత్వ భవనాలు ఇంటి పన్ను బకాయిలకు సంబంధించి ఇందివరకే నోటీసులు జారీ చేశామన్నారు. అట్టి బకాయిలతో పాటు ప్రస్తుత డిమాండ్ పన్నును కూడా ఈ నెలాఖరులోగా చెల్లించి నివేదికను అందజేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## మల్లన్న క్షేత్రం భక్తజన సంద్రం



కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయం వద్ద భక్తులు

**కొమురవెల్లి, జనవరి 22, ప్రభాతవార్త :** జిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జునస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో నిండిపోయింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి అంటూ భక్తులు చేసిన నామస్మరణంతో శైవక్షేత్రం పులకరించింది. పట్నం వారం సందర్భంగా హైదారాబాద్ నగరానికి చెందిన వేలాది మంది భక్తులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. పట్నం వాసులు ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు సోమవారం పెద్దపట్నం వేసి అగ్నిగుండాలు దాటడంతో మొదటి వారానికి పట్నం వారంగా పేరు వచ్చింది. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం,కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే స్వామి వారి సోదరి ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తి శ్రద్దలతో భోనం తయారుచేసి కొండపైకి తీసుకుపోయి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ ఈవో బాలాజీ, పాలక మండలి చైర్మన్ గీస భిక్షపతి దగ్గరుండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

### విద్యార్థులలో జాతీయ భావాలు పెంపొందడానికి

## క్రీడలు ఎంతో దోహదం : ఎమ్మెల్యే

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

క్రీడలు మానసికోల్లాసానికి..శారీరక దృఢత్వానికి ఎంతో మేలు చేస్తాయని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని తడకపల్లి శ్రీ విద్యారణ్య అవాస విద్యాలయంలో గత మూడు రోజులుగా నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడపోటీల ముగింపు కార్యక్రమంలో అయన అదివారం పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లో సైతం తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. క్రీడలతో విద్యార్థులో మానసిక ఒత్తిడి తగ్గుతుందన్నారు. శారీరక దారుఢ్యం కలిగిన వారే జీవితంలో ఎదురయ్యే సవాలు ఎదుర్కొని విజయాలు సాధిస్తారని తెలిపారు. విద్యార్థులలో జాతీయ భావాలు పెంపొందడానికి క్రీడలు ఎంతో మేలు చేస్తాయన్నారు. డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్ తదితరులు మాట్లాడారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, సరస్వతి విద్యా పీఠం ప్రాంత సంఘటన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, తడకమడ్ల ఈశ్వరయ్య, ఉప్పల భూపతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపికైన ఎల్లాపూర్ క్రీడాకారుడు




క్రీడాకారుడిని అభినందిస్తున్న దేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట, జనవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ టేక్మాల్ ప్రభాకర్‌గౌడ్ మెదక్ పట్టణంలో ఆదివారం జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర స్థాయి మాస్టరన అథ్లెటికన్స మీట్స్‌లో 200 మీటర్ల పరుగు పందెంలో రజత పథకం సాధించడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జాతీయ స్థాయికి ఎంపికయిన టేక్మాల్ ప్రభాకర్‌గౌడ్‌ని ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి మెడల్‌తో సత్కరించి ప్రశంపా పత్రాన్ని అందచేశారు. వచ్చే ఫిబ్రవరి మాసంలో హర్యానాలో జరుగనున్న జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. టేక్మాల్ ప్రభాకర్‌గౌడ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల మండల క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

## టీచర్ల బదిలీలు, పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలి

### -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్

**హుస్నాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులు పారదర్శకంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల 317జీవో లోపాల వల్ల ఉద్యోగులు తమ స్థానికతను కోల్పోతున్నామని 13జిల్లాల స్పౌస్ బాధిత ఉపాధ్యాయులు హైదరాబాద్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న తరుణంలో రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన వారిని మీరు టీచర్లా రౌడీలా అ ంటూ అవమానకరంగా మాట్లాడి వారి మనోభావాన్ని దెబ్బతీశారని వెంటనే ఉపాధ్యాయులకు డైరెక్టర్ దేవసేన క్షమాపణ చెప్పడంతో పాటు టీచర్ల సమస్యలన్నిటీ పరిష్కరించడంతో పాటు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.



భక్తుల పూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత, భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం

# భక్తులతో కిటకిటలాడిన ఏడుపాయల

**పాపన్నపేట, జనవరి 22, ప్రభాతవార్త:**
భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం సెలవు రోజు కావడంతో సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. ఆలయానికిచేరుకున్న భక్తులు మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా చెక్‌డ్యాంలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవారికి బోనాలు, ఒడిబియ్యం, కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు ఆలయ కమిటీ బాధ్యులు, ఆలయ సిబ్బంది వెంకటేశం, మనోహర్, మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, పెంటయ్య, సాయిలు, బాగారెడ్డి, యాదయ్య, చక్రపాణి, మధూసూదన్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రవి, మహేష్, యాదగిరి, నర్సింలు, వరణచారిల సహకారంతో తగు సౌకర్యాలు కల్పించారు. ఆలయానికి చేరుకున్న భక్తులతో ఆలయ అర్చకులు శంకర్ శర్మ, పార్థివ శర్మ, రాజశేఖర్ శర్మ, రరాజేశ్ శర్మ, నాగరాజు శర్మ, రాము శర్మలు వేద మంత్రాలు వల్లిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ పరిసరాల్లో ఎస్ఐ విజయ్‌కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.



సికింద్లాపూర్‌లో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

## సికింద్లాపూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే

**మెదక్, జనవరి 22 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన శివ్వంపేట మండలం సికింద్లాపూర్ శ్రీలక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈ నెల 22 నుండి ప్రారంభమయ్యాయి. ఆదివారం జరిగిన ప్రారంభోత్సవంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ వాకిటి సునితారెడ్డితో కలిసి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ, కార్యనిర్వహణ అధికారి ఉప్పల శశిధర్‌గుప్త ఆధ్వర్యంలో అర్చకులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పకలడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, వాకిటి సునితారెడ్డి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం జాతర ప్రారంభ సమయంలోనే పెద్దఎత్తున భక్తులు వచ్చి శ్రీలక్ష్మీనరసింహస్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు సికింద్లాపూర్ దేవస్థానం పరిసరాలన్ని భక్తులతో నిండిపోవడం కనిపించింది. వేలాదిగా వచ్చిన భక్తులు పరిసరాల్లో వంటావార్పులు చేసుకొని భోజనాలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం పాలకమండలి అన్ని ఏర్పాట్లు కల్పించింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సి. సుధీర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు ధనుంజయశర్మ, ఈవో శశిధర్, జూనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, సర్పంచి ఏనుగు సుధాకర్‌రెడ్డి, నాయకులు రామచంద్రా రెడ్డి, వంజరి కొండల్, సిల్వేరి వీరేశం, తదితరులు పాల్గొన్నారు. శివ్వంపేట ఎస్ఐ రవికాంత్‌రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**బంగారమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు...**

శివ్వంపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వెలసిన బంగారమ్మ దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాకిటి సునితారెడ్డి, శివ్వంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్ గుప్త, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా రెండు రోజుల పాటు ఉత్సవాలు జరుగనున్నాయని, ఈ నెల 23న నూతన దేవాలయంలో బంగారమ్మ అమ్మవారి విగ్రహం ప్రతిష్ట మహోత్సవం జరగనుంది. ఉత్సవాలకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, రమాదేవి దంపతులు, సర్పంచి అనూష అశోక్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, ఎంపీటీసీ సభ్యులు నువ్వుల దశరథ, మండల పార్టీ కోశాధికారి బండారి గంగాధర్, ఉప సర్పంచి సంధ్య వెంకటస్వామి, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.



భవాని మాత మందిర నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

## శ్రీభవాని మాత మందిర నిర్మాణానికి భూమిపూజ

**సదాశివపేట, జనవరి 22, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణములోని గురునగర్ కాలనిలో కొలువైన శ్రీ భవాని మాత నూతన మందిరం నిర్మాణానికి ఆదివారం నాడు భూమిపూజ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు, 10 వార్డు కౌన్సిలర్ సాతని శ్రీశైలం లు పాల్గొని అమ్మవారికి పూజచేసి అనంతరం అనంతరం భూమిపూజ చేయడం జరిగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లి గుండ్ల వీరేశం, నంద గౌడ్, నర్సింహారెడ్డి, శివరెడ్డి, ఈశ్వరప్పా, విఠల్‌రెడ్డి, బబ్బులు, శ్రీ భవానిమాత ఆలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాక..

**వెల్దుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కళ్యాణలక్ష్మీ, షాదీముబార్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈ నెల 23న సోమవారం నిర్వహించడం జరుగుతుందని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

### యూత్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షుడిగా ఆనంద్, ప్రధాన కార్యదర్శిగా రామాగౌడ్ ఎన్నిక

**నర్సాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:** యూత్ కాంగ్రెస్ మండల కమిటీని ఆదివారం మెదక్‌లో జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ అలీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన ఆనంద్‌కుమార్‌ను అదేవిధంగా మండల ప్రధాన కార్యదర్శిగా ఇబ్రాహీంబాద్ గ్రామానికి చెందిన రామాగౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆనంద్‌కుమార్, రామాగౌడ్ మాట్లాడుతూ తమపై నమ్మకముంచి ఈ పదవులను అప్పగించినందులకుగాను మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామన్నారు.గ్రామాల వారిగా యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేయడమే కాకుండా గ్రామాల్లో గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.త్వరలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టనున్న హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేసేందకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తమను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డికి, నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ అలీకి, తమ ఎంపికకు కృషి చేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డికి,టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్‌కు,. సోమన్నగారి లోఖ్మ రవిందర్‌రెడ్డికి, నర్సాపూర్ మండల కాంగ్రెస్ నాయకులకు, యూత్ కాంగ్రెస్ నాయకులకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



శ్రీ మహా లింగేశ్వర మందిరం, గర్భగడిలోని మహాలింగం

## నేడు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

**సదాశివపేట, జనవరి 22, ప్రభాతవార్త:** మండలం పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలోగల 400 సంవత్సరాల చరిత్ర గల శ్రీ మహా లింగేశ్వర మందిరంలో నేడు శ్రీపార్వతి పరమేశ్వర కళ్యాణ మహోత్సవం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని నిర్వాహకులు, సిద్దాపూర్ గ్రామస్థులు, భక్తులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు జరిగే కార్యక్రమాలను వెల్లడించారు. ఉదయం మందిరంలో సుప్రభాత సేవతో ప్రారంభమై ఆధ్యాత్మిక కార్యక్రమాలు మొదలుకొని ఆరాధన, గణపతిపూజ, పుణ్యావాచనం, రక్షాంబంధనం, ఆయల ప్రోక్షణతో పాటు ప్రత్యేకంగా శ్రీ పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తునట్లు వారు తెలిపారు. ఇట్టి అవకాశాన్ని సద్వియోగం పరుచుకొని భక్తులు తన, మన, ధన సేవ రూపంలో సహకరించి అధిక సంఖ్యలో పాల్గొనాలని, అనంతరం ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు శ్రీ మహాలింగేశ్వరుని కృపకు పాత్రులుకావాలని విన్నవించారు.

## దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**బెజ్జంకి, జనవరి 22, ప్రభాతవార్త :** దేశానికి దిశా నిర్దేశం చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అదివారం మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ యవజన సంఘం అధ్వర్యంలో ప్రతిష్టించిన డాక్టర్ బి.అర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరించి మాట్లాడారు. డాక్టర్ బి.అర్.అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని పేదరికంలో జన్మించి దేశానికే అత్యున్నత రాజ్యాంగాన్ని అందించిన ఘనత అయనకే దక్కుతుందన్నారు. దేవుడు లేని గ్రామమైన ఉండొచ్చుగానీ అంబేద్కర్ విగ్రహం లేని గ్రామం ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో ఏర్పాటు సహకరించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర అహార భద్రత కమీషన్ సభ్యులు వోరుగంటి అనంద్, మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర్మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, సర్పంచ్ ద్యావ రాజశ్రీ, నాయకులు మహి పాల్‌రెడ్డి, కచ్చు రాజయ్య, లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్‌రడెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా సభా నిర్వహణపై నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు.



అంబేద్కర్ విగ్రహాన్ని అవిష్కరిస్తున్న దృశ్యం

# రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే సానుకూల స్పందన

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 22, ప్రభాతవార్త :**
రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు అఖిలపక్షం నాయకులు తెలి పారు. కొంత కాలంగా రెవెన్యూ డివిజన్ సాధనకై మలిదశ ఉద్యమం చేపట్టిన అఖిలపక్షం నాయకులు ఆదివారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిని కొంపల్లిలోని ఆమె స్వగృహంలోకలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు గతంలో రామాయంపేట అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉండేదని, 2009లో పునర్విజనలోభాగంగా నియోజకవర్గాన్ని కోల్పోవడం జరిగిందన్నారు. కాగా 2014 నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండ లాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా రామాయం పేట మండలాన్ని విభజించి నిజంపేట మండలాన్ని నూతనంగా ఏర్పాటు చేయడంతో రామాయంపేట అతి చిన్న మండలంగా కుదించబడిందని వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గతంలో రామాయంపేట రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఇక్కడి ప్రాంత ప్రజలందరితో కలిసి ఆమరణ నిరాహార దీక్ష, రిలే దీక్షలు 183 రోజుల పాటు చేయడం జరిగింద న్నారు. గతంలో 2018 వరకు డివిజన్ కేంద్రాలు, మండల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 2018 లో మరల బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతనంగా సుమారుగా ఏడు రెవెన్యూ డివిజన్‌లు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యేకు వివరిస్తూ ఇట్టి విషయంలో తమరు ప్రత్యేక చొరవతీసుకొని ఇప్పటికైనా రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని అఖిలపక్షం తరపున విన్నవిస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందుకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని అఖిల పక్ష నాయకులు తెలిపారు. తన హయాంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటైతే ఆ క్రెడిట్ తనకే దక్కు తుందని, డివిజన్ ఏర్పాటుకు తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారన్నారు. అంతే కాకుండా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో జిల్లా మంత్రి హరీష్‌రావుతో చర్చించేందుకు సోమవారం అఖిలపక్షం నాయకులకు అపాయింట్‌మెంట్ కూడా ఇప్పించారని తెలిపారు. కాగా రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు గజవాడ నాగరాజు, పీఏసీఎస్ చైర్మెన్ బాదె చంద్రంలతో కలిసి అఖిలపక్ష నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని సమర్పించారు. అయితే ఈ సారైనా రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు కావాలని రామాయంపేట ప్రాంత ప్రజలు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు.

**నేడు మంత్రి హరీష్‌రావుతో భేటీకి అఖిలపక్ష నాయకులకు అపాయింట్‌మెంట్**



రెవెన్యూడివిజన్ ఏర్పాటుగురించి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న అఖిలపక్షం నేతలు

### పేదలకు లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయం : ఎమ్మెల్సీ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** పేదలకు లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో రీజియన్ చైర్మన్ వినోద్ మోదాని ఉజ్వల మోదాని అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కుల మతాలకు అతీతంగా క్లబ్ అధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లయన్స్‌క్లబ్‌లో సభ్యత్వం స్వీకరించారు. అనంతరం వినోద్‌మోదాని ఉజ్వల దంపతులను గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నగేష్, లక్ష్మీ, గంప రమేష్, అమర్‌నాథ్, రవి, కొమురవెల్లి శేఖర్, ఈశ్వరయ్య, రమేష్, సత్యనారాయణ, పొద్దుటూరి సిద్దులు, రాజ్‌బహుదూర్‌రెడ్డి, అకుల పాండురంగ, సురేందర్‌గౌడ్, పవన్‌కుమార్, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. భరత నాట్యం కళాకారులు ఎంతగానో అకట్టుకున్నాయి.



ట్రాక్టర్‌పై విరిగిపడిన స్థంభం, మృతి చెందిన పిట్టల లింగం (ఫైల్ ఫోటో)

## ట్రాక్టర్‌పై విరిగిపడిన విద్యుత్ స్థంభం

### -రైతు పిట్టల లింగం మృతి

**పాపన్నపేట, జనవరి 22, ప్రభాతవార్త:** అందరికి అన్నం పెట్టే అన్నదాత అనంతలోకాలకు చేరిపోయిన సంఘటన ఆదివారం మండలంలోని కొడపాకలో చోటు చేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన పిట్టల లింగం (27) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం ఎప్పడి మాదిరిగా ట్రాక్టర్‌కు కేజీ వీల్‌ను బిగించుకుని పొలము దున్నుకుంటున్న తరుణంలో ట్రాక్టర్ వెనుకగల గొర్లు వ్యవసాయ భూమిలో ఉన్న విద్యుత్ స్థంభానికి తగలడంతో విద్యుత్ స్థంభం విరిగిపోయి ట్రాక్టర్‌ను నడుపుతున్న రైతు లింగంపై పడటంలో లింగం అక్కడికి అక్కడే మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు లింగంను హుటాహుటిన మెదక్ అస్పత్రికి తరలించగా అప్పటికే లింగం కానరానిలోకాలకు చేరిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. కాగా మృతుడికి ఇటీవల 6 మాసాల క్రితమే వివాహం అయినట్లు గ్రామస్థులు పేర్కొన్నారు.

### పూరిల్లు దగ్ధం - రూ. లక్షన్నర ఆస్తినష్టం

**చిన్నశంకరంపేట, జనవరి 22, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నివాస పూరిళ్లు దగ్ధం అయిన సంఘటన మండల పరిధి మల్లుపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చౌదరిపల్లి నర్సింలు మూడు రోజుల క్రితం వివాహ వేడుకలకు కుటుంబసభ్యులతో కలిసి బంధువుల ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో నివాస పూరిళ్లు పూర్తిగ దగ్ధం అయింది. ఈ ప్రమాదంలో రూ.50వేల నగదు, బ్యాంకు, ఆధార్, వంట సామాగ్రి, బియ్యం, కుమారుల పది, ఇంటర్,డిగ్రి సర్టిఫికెట్‌లు పూర్తిగ కాలి బూడిద అయ్యాయి.ప్రమాదంలో 1లక్షా 50వేల రుపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.



మల్లుపల్లిలో దగ్ధమైన పూరిల్లు

## ఘనంగా భద్రకాళీ వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవం


స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: శ్రీవీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని మున్నూరు కాపు భవన్ ప్రాంగణంలో శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి కళ్యాణాన్ని తిలకించారు. మహబూబాబాద్ జిల్లా కురివి గ్రామంలో వెలసిన శ్రీభద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయం నుంచి స్వామివారి ఉత్సవ మూర్తుల వగ్రహాలను తెప్పించి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఉదయం గవ్వాంత పూజలు, మూల మంత్ర సహిత రుద్రహవాహనము మహాపూర్ణాహుతి, కళ్యాణ విగ్రహాలకు విశేష స్నానం, ఎదుర్కొళ్ళు ఉత్సవం ఘనంగా జరిగింది. అనంతరం శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి దివ్యకళ్యాణ మహత్సవం జరిగింది. అనంతరం స్వామి శోభయాత్ర పురవీధుల్లో కొనసాగింది. ఈ కార్యక్రమాల్లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్, శ్రీవీరభద్రస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ బాదావత్ రామునాయక్, కార్యనిర్వాణాధికారి శ్రావణపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి క్రమశిక్షణ గల నాయకున్ని కోల్పోయింది

**హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ**


దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

వెంపిాదీవట్నం, జనవరి 22, ప్రభాతవార్త : బీజేపీ పార్టీ ఒక క్రమశిక్షణ గల నాయకున్ని కోల్పోయిందని, ప్రజల ఆధరాభిమానాలు పొందిన వ్యక్తి నాయకులుగా రాణించగలుగుతా రని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. దివంగత నేత, గుడిమల్కాపూర్ కార్పొరే టర్ దేవర కరుణాకర్ దశదిన కర్మ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఆదివారం గుడిమ ల్కాపూర్ డివిజన్ గ్రీన్‌హౌస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి, ఫెరోజ్‌ఖాన్, బీజేపీ జాతీయ నాయకులు మురళీధర్‌రావులు పాల్గొని దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బీజేపీ పార్టీకి, పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నగర కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో పాటు దేవర కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాలకు చెందిన అఖిల పక్ష నేతలతో పాటు వివిధ కులసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రవాణాశాఖ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి

సికింద్రాబాద్, జనవరి 22 ప్రభాతవార్త : ఆటోరిక్షా డ్రైవర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఈనెల 24న జరుపతలపెట్టిన రవాణాశాఖ కమిషనర్ ఖైరతాబాద్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఉమర్‌ఖాన్ కోరారు. సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు నెల రోజులు నుండి ఆర్టీఏ కార్యాలయాలలో ఆటో డ్రైవర్లకు సంబంధించిన పనులు స్తంభించాయని, పాత ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఆటోలు కొనుగోలు చేసుకోడానికి ఉన్న స్క్రాప్ విధానాన్ని నిలుపుదల చేశారని తెలిపారు. దీంతో డ్రైవర్లకు తీవ్రనష్టం జరుగడంతో పాటు కుటుంబాలను పోషించుకునే అవకాశం లేకుండా పోతోందని చెప్పారు. ఇంకా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఖైరతాబాద్ కార్యాలయం ముట్టడించనున్నట్లు, ఆటో డ్రైవర్లు ఈ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి ఎస్‌కె. లతీఫ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి : పిడమర్తి రవి


ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న పిడమర్తి రవి

కంటోన్మెంట్, జనవరి 22 ప్రభాతవార్త: మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, కంటోన్మెంట్‌లోని ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కా రానికి తనవంతు కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర ఎస్సీకార్పో రేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. సంక్రాంతి సందర్భంగా కంటోన్మెంట్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆదివారం పిడమర్తి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పిడమర్తి మాట్లాడుతూ ఇక నుంచి కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ పి.ఎస్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ జేరిపోతుల సాయన్న, ప్రతినిధులు కనకన్న ముదిరాజ్, లక్ష్మక్క, విజయ్, ఇందిరా, రాకేశ్, సన్నీ, అస్గర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో నడవాలి


సాధ్వి విభానంద్‌గిరిని స్వాగతం పలుకుతున్న దృశ్యం

చార్మినార్, జనవరి 22 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని సాధ్వి విభానంద్ గిరిజీ అన్నారు. హైదరాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా అశోక్‌షౌండేషన్ అధ్యక్షులు ఫంకజ్ కుమార్ ఆధ్వర్యంలో సాధ్వి విభానంద్ గిరికి స్వాగతం పలికారు. రమేష్ అగర్వాల్, అనూప్ అగర్వాల్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిపిసిసి ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు


రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, జనవరి 22 ప్రభాతవార్త : ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రేను ఆదివారం గాంధీభవన్‌లో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో పాతబస్తీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్, టిపిసిసి ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ సభ్యులు పులిపాటి రాజేష్ (రాహుల్) కలిశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో అంధ ఉపాధ్యాయులకు ప్రాధాన్యత కల్పించాలి

చార్మినార్, జనవరి 22 ప్రభాతవార్త : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో అంధ విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించాలని విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. హైదరాబాద్ పాతబస్తీ దారుషిఫాలోని అంధుల పాఠశాలలో ఆదివారం విజువల్లీ ఛాలెంజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు అంధ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలపై తీర్మానం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యా బదిలీలు, పదోన్నతులలో అంధ ఉపాధ్యాయులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, అంధ ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని, అంధ ఉద్యోగుల విషయంలో బదిలీల కోసం రెండు సంవత్సరాల సర్వీస్ పరిమితిని తొలగించాలని, రాష్ట్ర ప్రభుత్వం 11వ పిఆర్‌సీని పకడ్బందీగా అమలు చేయాలని, అంధ ఉద్యోగలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులతో సమానంగా వేనతంతో కూడిన స్టడీ లీవ్‌ను ఇవ్వాలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేశామని విసిఇఎ హైదరాబాద్ శాఖ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాజేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ కనక భూషణ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 22 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు పాతబస్తీలోని నయాపూల్, మదీనా, పటేల్ మార్కెట్, రికాబ్ గంజ్, బిజె మార్కెట్, ఫత్తర్ గట్టి, కుడా స్టేడియం, సిటీ కళాశాల, చేలాపుర, మూసాబౌలి, హుస్సే నీఆలం, దారుషిఫా, పురానీహవేలీ, ఛత్తాబజార్, దివాన్‌దేవిడి, గుల్జారాహౌస్, సిటి సివిల్ కోర్టు, ట్రిబ్యునల్ కోర్టు, అలీజాకోట్ల, ఎతెబార్ చౌక్, గురానాగల్లీ, కాలీకమాన్, పంజేషా తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్ తెలిపారు. నంది ముస్లాయిగూడ, ఎస్‌పి నగర్, మారుతి నగర్, అత్తాపూర్, రాంబాగ్ ప్రాంతాలలో సోమవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

### పెండింగ్ పనులు త్వరలో పూర్తి చేస్తాం : సిఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్, జనవరి 22 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులు అర్థాంతరంగా నిలిచిపోయాయని, వాటిని తిరిగి మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు చేపడుతామని బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి బోయిన్‌పల్లి, బొల్లారం, కార్ఖాన ప్రాంతాల్లో అర్థాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను సిఈఓ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఇంజనీర్లు గోపాలక్రిష్ణ దాస్, ఫణికుమార్, ఉమా శంకర్ పాల్గొన్నారు.

## సంగీతం నాట్యంలలోనూ భారతీయత ఇమిడివుంది

**తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



సభలో ప్రసంగిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, గౌరీశంకర్, మామిడిహరికృష్ణ, దీపికారెడ్డి తదితర అతిథులు

రవీంద్రభారతి, జనవరి 22 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో విశ్వవ్యాప్తంగా పేర్గాంచిన ప్రముఖ సంగీత కళాకారులచే వైభవోపేతంగా గత రెండురోజులపాటు రాత్రి సంధ్యారాగంతో వీనులవిందు చేసిన ప్రతిష్టాత్మక సుస్వర రాగోత్సవం-2023 ఈరోజు ఆదివారం ఉదయం 10గంటల నుండి ప్రముఖ వీణా విద్వాంసురాలు ఈమని లలితాకృష్ణ, గాత్రసంగీత విద్వాంసురాలు డి.ఎస్.వి.శాస్త్రి, హవాయియన్ గిటార్‌లో హిందుస్థానీ సంగీత విద్వాంసుడు జైవంత్ నాయుడు, ప్రఖ్యాత గాత్రసంగీత విదుషీమణులు సంగీత సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సంగీతకళ గాత్రకచ్చేరి ప్రదర్శనలు ఉదయరాగంలో కర్ణమనోహరం హృద్యంగాసాగి 3రోజుల సుస్వర రాగోత్సవం-2023 విజయవంతంగా ముగిసిన కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ సభాధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సంగీతం, నాట్య కళల్లోనూ భారతీయత ఇమిడి ఉందని, నేటితరానికి చిన్నప్పటి నుండే ఈ కళల్లో అభిరుచిని ప్రోదిచేసేందుకు సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి తలపెట్టి చేస్తున్న కృషిని అభినందించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ సాహిత్యం, కళలను పాఠశాల విద్యార్థులకు పరిచయం చేసేవిధంగా త్వరలో బృహత్ కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ఆధునిక కాలంగా మృగాలు మారుతున్న మానవులను మనుషులుగా మార్చేశక్తి కేవలం కళలకే ఉందని అభిప్రాయపడుతూ నేటి ఉదయరాగం హృదయరాగంగా ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి దేశపతి శ్రీనివాస్ అభివర్ణించారు. రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు, సుస్వర రాగోత్సవం-2023 నిర్వాహకురాలు దీపికారెడ్డి అకాడమీ దసరా పండుగ సందర్భంగా దేవి వైభవం పేరుతో నృత్యరూప కాలను, సంక్రాంతి పండుగకు సుస్వర రాగోత్సవం పేరుతో జాతీయ అంతర్జాతీయస్థాయిల్లో పేరొందిన ప్రముఖ విద్యాంసులచే గాత్ర వాద్య కచ్చేరీలు విజయవంతంగా నిర్వహించామని, ముమ్మందు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు విస్తృతరూపంలో జరుప తలపెట్టినట్లు పేర్కొంటూ ఈ 3రోజుల సుస్వర రాగోత్సవాన్ని విజయవంతమైనందుకు ఆనందోత్సాహాలను వెళ్లబుచ్చారు. చివరిగా ఈనాటి ఉదయరాగంలో పాల్గొన్న కళాకారులను మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితర అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం


అడ్డగుట్టలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మాజీ మేయర్ బండ కార్తీక తదితరులు

అడ్డగుట్ట, జనవరి 22 ప్రభాతవార్త: బిజెపి మెడికల్ సెల్ తెలంగాణ విభాగం సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మద్దెర్ల శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో ఆదివారం 2వ రోజు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాని న్ గ్రేటర్ మాజీ మేయర్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బండ కార్తీక మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. 2 రోజుల పాటు అడ్డగుట్ట లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన మద్దెర్ల శ్యామ్ సుందర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయిబాబా, ఆర్.నందు, కె. మహేందర్, నరేందర్, హంసరాజ్ పాల్గొన్నారు.

## కురుమనగర్ సమస్యలు పరిష్కరించాలి


ఉప్పల్ కురుమనగర్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బేతికి వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : ఉప్పల్ కురుమనగర్, ఉప్పల్‌హిల్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు స్థానికులు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ కురుమనగర్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అరికట్టాలని విన్నవించారు. ఈ కార్యక్ర మంలో కాలనీ సంఘం నేతలు రేవు కృష్ణయ్య, బి.అబ్బయ్య, నోముల మైసయ్య, బాలగోని శ్రీనివాస్, నరసింహాగౌడ్, సుధాకర్, కుమార్, ప్రభాకర్, పెంచలయ్య పాల్గొన్నారు.

## జిల్లెలగూడ రెడ్డి సంఘం అధ్యక్షునిగా చల్లా ప్రభాకర్‌రెడ్డి

సరూర్‌నగర్, జనవరి 22 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ రెడ్డి సంఘం నూతన అధ్యక్షునిగా చల్లా ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లెలగూడలోని బృందావన్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ పెద్దలు మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డి, కెఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి, కార్పొరేటర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మేకల రవీంద ర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, చల్లా బాల్‌రెడ్డితో పాటు సంఘం సభ్యుల సమక్షంలో సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలి

**రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్లు, తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి : ఆర్ కృష్ణయ్య**


ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

చిక్కడపల్లి, జనవరి 22 ప్రభాతవార్త: బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లను, తహశీల్దార్ కార్యాలయాలను ముట్టడించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడురు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీలం వెంకటేశ్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు జి.అనంతయ్యతో పాటు ఇతర బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. 16 బీసీ సంఘాలతో కలిసి ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనారిటీ విద్యార్థులు గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు రూ.3,500కోట్లు చెల్లించాలని, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలని, కళాశాల విద్యార్థులకు సంవత్సరానికి రూ.20వేలు స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలని, ఇంటర్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.1800 నుంచి రూ.15వేలకు పెంచాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జిలను నెలకు రూ.1500 నుంచి 3వేలకు, పాఠశాల ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1100 నుంచి రూ.2వేలకు పెంచాలని, విద్యార్థులకు 300 కళాశాల హాస్టల్స్ కొత్తగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బీసీ గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని, దరఖాస్తు చేసిన విదేశీ విద్యార్థులందరికీ 20లక్షల 'స్టైఫండ్' మంజూరు చేయాలని, బిబీసీ కళాశాల హాస్టల్‌కు, బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఐఐటి, ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుచే యాలని డిమాండ్ చేశారు. బీసీ స్టడీ సర్కిల్ బడ్జెట్‌ను రూ.200కోట్లకు పెంచాలని, అన్ని పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలని, 'బీసీ బంద్' పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైఫండ్ నెలకు రూ.1000 నుంచి రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## 'ఆధ్యాత్మిక దారుల్లో చార్‌ధామ్ యాత్ర' గ్రంథావిష్కరణ


గంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఎన్.గోపి, చిత్రంలో ఓలేటి పార్వతీశం తదితరులు

చిక్కడపల్లి, జనవరి 22 ప్రభాతవార్త: ఉస్మానియా పిజీ ఫ్రెండ్స్ ఆధ్వరనయంలో కూరెళ్ళ పద్మాచారి యాత్రా రచన 'ఆధ్యాత్మిక దారుల్లో చార్‌ధామ్ యాత్ర' గ్రంథావిష్కరణ కార్యక్రమం ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.రఘు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్యఅకాడమి పురస్కారగ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ ఎన్.గోపి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ఆత్మీయ అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య సూర్యధనంజయ్, యాత్రా చరిత్ర తొలి సిద్ధాంత గ్రంథకర్త డాక్టర్‌మచ్చ హరిదాసు పాల్గొనగా ఈ పుస్తకాన్ని కరీంనగర్ అదనపు కలెక్టర్ జి.శ్యామ్‌ప్రసాద్ లాల్‌కు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, అసిస్టెంట్‌ప్రొఫెసర్ డాక్టర్ తత్వాది ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ యూనివర్సిటీలు, వసతులపై అవగాహన ఉండాలి: తీగల కృష్ణారెడ్డి


సదస్సులో ప్రసంగిస్తున్న తీగల కృష్ణారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 22 ప్రభాతవార్త: విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆసక్తి చూపే విద్యార్థులు ముందుగా అక్కడి యూనివర్సిటీలు, సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలని టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సూచించారు. మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో విదేశాల్లోల ఉన్నత విద్యను చదువుకోవాలని కోరుకుంటున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు అవగాహన కోసం ఆదివారం పలువురు విద్యా ప్రముఖులతో ప్రత్యేక సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ సిఇఓ బృందం విద్యార్థులకు ఈ సదస్సులో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం తీగల మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించదలచిన విద్యార్థులు సరైన యూనివర్సిటీలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియాకు చెందిన విద్యా సంస్థ సిఇఓతో పాటు డాక్టర్ సత్య శుక్వల, గిరిజ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### దశలవారిగా సమస్యల పరిష్కారం : బన్నాల గీత

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లో దశలవారిగా సమస్యలు పరిష్కరిస్తామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం డివిజన్‌కు చెందిన పలువురు కాలనీ సంఘం నేతలు కార్పొరేటర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిలుకానగర్‌లో కురుమ సంఘం సమస్యలతోపాటు, న్యూరాంనగర్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు.

## త్రివేదిని మర్యాదపూర్వకరంగా కలిసి సత్కరించిన మహాలక్ష్మీరామన్‌గౌడ్



హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని కెఎంఐటిలో శంకర్ జాగారణ్ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు, బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, మహేష్, జైస్వాల్, మల్లేష్, శేఖర్, నరేష్, సాయి, శారద, బిందియా, పూజ, పద్మజ, శ్రీనివాస్, రణదీర్, కేఎంఐటి సభ్యులు జస్టిస్ నరసింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి , నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్ అదృశ్యం

పేట్‌బషీరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: ఇంటి నుంచి ఆటోనడపుకుంటూ బయటకు వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... భార్యభర్తలు మోహన్, సత్య 3సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి మోహన్ ఆటో డ్రైవర్‌గా, భార్య సత్య ఇంటి పనులు చేసుకుంటూ సుచిత్ర బ్యాంక్‌కాలనీలో జీవనం సాగిస్తున్నారు. ప్రతి రోజు లాగే ఈనెల 19న సాయంత్రం ఆటో నడుపుకుంటూ బయటకు వెళ్లిన మోహన్ రాత్రి అయినా ఇంటి రాకపోవడంతో భార్య మోహన్‌కు ఫోన్ చేయగా ప్యాసింజర్‌ను డ్రాప్ చేసి వస్తానని చెప్పి రాలేదు. మరుసటి రోజు ఉదయం మళ్ళీ ఫోన్ చేయగా పద్మజ అనే మహిళను డ్రాప్ చేసి వస్తానని చెప్పి ఫోన్ కట్ చేశాడు. ఎంతసేపటికి మోహన్ రాకపోడంతో పద్మజ అనే మహిళ ఇంటికి వెళ్ళి వివరాలు అడుగగా బి.పి డౌన్ అయిందని తెలిపడంతో మరల ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దీంతో ఆందోళన చెందిన సత్య భర్త మోహన్ కోసం చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించక పోవడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మధురాచారి


రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గెలుపొందిన మధురాచారికి నియాయక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారులు

యూసుఫ్‌గూడ, జనవరి 22, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే బస్తీ ఎన్నికల్లో భాగంగా రాణా ప్రతాప్ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. బస్తీలో మొత్తం 217ఓట్లు ఉండగా 207 ఓట్లు పోలయ్యాయి. అమీర్‌ఖాన్‌కు 31 ఓట్లు పోలవ్వగా మరో అభ్యర్థి మదురాచారికి 113 ఓట్లు పోలయ్యాయి. మరో అభ్యర్థి శివకు 63ఓట్లు పోలయ్యాయి. 50ఓట్ల మెజారిటితో మధురాచారి రాణా ప్రతాప్‌నగర్ బస్తీ అధ్యక్షునిగా గెలుపొందారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మధురాచారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బస్తీ ప్రజలు ఓట్లు వేసి, రెండోసారి కూడా గెలిపించారని బస్తీలోని సమస్యల పరిష్కారా నికి స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ వివిధ శాఖల అధికారుల, ప్రజల సహకారంతో ముందుకు వెళతామని పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను విరివిగా ఏర్పాటు చేయాలి


వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న చిగిరింత పారిజాత

సరూర్‌నగర్, జనవరి 22 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బడంగ్‌పేట్‌లుఓని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని సూచించారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం బడంగ్‌పేట్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, బండారి మనోహర్‌తో పాటు అమృతానాయుడు తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్‌లో ఎల్లమ్మ నాటకాన్ని సాధన చేస్తున్న దృశ్యం

## నాటకాలకు ప్రాణం పోస్తున్న న్యాల్‌కల్ వాసులు

**-20 ఏళ్ల కిందట బ్రహ్మంగారి నాటకం ప్రదర్శన**

**-ఇప్పుడు ఎల్లమ్మ నాటకాన్ని ప్రాక్టీస్ చేస్తున్న గ్రామస్థులు**

**న్యాల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:** శాస్త్రీయంగా అభివృద్ధి చెందుతున్న ఈనాటివారికి నాటకాలు అంటే అంతగా తెలియదు. వెండి తెరమీద సినిమాలకు అలవాటు పడ్డ యువకులు నాటకాలు వేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని చెప్పవచ్చు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... న్యాల్‌కల్‌లో అప్పుడప్పుడు (దశాబ్ద కాలానికి ఓ మారు) నాటకాలు ఆడుతూ ఉంటారు. రెండు దశాబ్దాల క్రితం వీర బ్రహ్మేంద్రస్వామి నాటకాన్ని వేసి ప్రజలచే శభాష్ అనిపించుకున్నారు. గ్రామంలో ఇప్పటి వరకు అనేక మార్లు నాటకాలు ప్రదర్శించినట్లు గ్రామ వృద్ధులు పేర్కొంటున్నారు. గ్రామంలోని శ్రీ మహాత్మా బసవేశ్వర ఆలయం ఆవరణలో రాయికోడ్ మండలం మాందాపూర్ గ్రామానికి చెందిన బర్దీపూర్ రాజుచే ఎల్లమ్మ నాటకాన్ని ప్రాక్టీస్ చేస్తున్నారు. సినిమాలు, సీరియళ్ల లాగా టేకుల మీద టేకులా తీసుకుని అన్నింటిని ఒక రీల్‌లో చుట్టేసి ప్రదర్శిస్తూ ఉంటారు. నాటకాల్లో అలా కాకుండా ప్రదర్శకులు ప్రత్యక్షంగా డైలాగులు చెబుతూ నటించాల్సి ఉంటుంది. నాటకాల్లో తప్పులు దొర్లకుండా ఉండేందుకు ప్రదర్శనకారులు ఎంతో చాతుర్యంతో నటించాల్సి ఉంటుంది. ఎల్లమ్మ నాటకాన్ని వేసవి కాలంలో ప్రదర్శిస్తామని, ప్రదర్శన తేదీని త్వరలోనే ప్రకటిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఎస్‌డిపి నిధులతో మల్గిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



మల్గిలో సిసి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్

**న్యాల్‌కల్, జనవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని మల్గి గ్రామంలో 20 లక్షల రూపాయల ఎస్‌డిపి నిధులతో అభివృద్ధి పనులకు ఆదివారం గ్రామ సర్పంచ్ శ్రీకారం చుట్టారు. గ్రామానికి మంజూరైన నిధులతో గ్రామంలో పాండురంగ దేవాలయం ప్రాంతంలో సిసి రోడ్డు, శ్రీ మహాత్మా బసవేశ్వర ఆలయం నుంచి మాణిక్ విలేజ్ మేయిన్ రోడ్డు తరపున మురికి కాలువ నిర్మాణం పనులకు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించినట్లు మండల సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు, గ్రామ సర్పంచ్ జెట్‌గొండ మారుతి యాదవ్ పేర్కొన్నారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శ్రీపతి, ఆత్మ కమిటి డైరెక్టర్ బడక రాజు, వార్డు సభ్యులు విఠల్, సిద్దారెడ్డి, పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చౌటకూరులో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం



చౌటకూరులో ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు

**సంగారెడ్డి, జనవరి 22, ప్రభాతవార్త:** 25 సంవత్సరాల తరువాత మండల కేంద్రంలోని చౌటకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో విద్యను అందుకుని ఆయా హోదాల్లో స్థిరపడిని విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని పిపిఆర్ గార్డెన్‌లో 50మంది పూర్వ విద్యార్థులు కుటుంబసభ్యులతో అప్పటి ఉపాధ్యాయులను ఆహ్వానించుకుని సమ్మేళనం జరుపుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను పంచుకున్నారు. అప్పట్లో విద్యార్థులకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు పిడి రామకృష్ణ, నాగభూషణం, మనోహర్‌రెడ్డి, అంజయ్యగౌడ్, దిగంబరులులను సత్కరించారు. విద్యాబుద్దులు అందించిన గురువులకు బంగారు ఉంగరాలతో సత్కరించారు.

## ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



విన్నర్‌కు బహుమతులు అందచేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

**సంగారెడ్డి, జనవరి 22, ప్రభాతవార్త:** మండల కేంద్రం నాగల్‌గిద్దలో వారం రోజులుగా కొనసాగిన పీఎస్ఆర్ యువసే ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టౌర్నమెంట్ ఆదివారంతో ముగిసాయి. టోర్నీ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి టోర్నీ విజేత జట్టుగా నిలిచిన ముక్తాపూర్ టీం సభ్యులకు బహుమతులు అందించిన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో సర్పంచులు జి పాటిల్, అనీల్‌పాటిల్, విఠల్‌రావు, నాయకులు అంజిరెడ్డి, నారాయణ, జాదవ్, సంజు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేత పట్లూర్ తండా జట్టు



క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందచేస్తున్న నరోత్తం

**ఝరాసంగం, జనవరి 22, ప్రభాతవార్త:** 10 రోజులుగా జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసాయి. టౌర్నమెంట్‌లో 37 గ్రామాలకు చెందిన 37 టీంలు తలపడ్డాయి. ఆదివారం జరిగిన ముగింపులో ఝరాసంగం ఫెండ్స్ జట్టుపై పట్లూర్ తండా జట్టు గెలుపొందింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి సభ్యులు వై.నరోత్తం టోర్నీ విజేత, రన్నర్ జట్లకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్, మాజీ ఎంపిటిసి సభ్యులు పి నాగిశెట్టి, నాయకులు మహ్మద్ యూసుఫ్, కె రవి, స్వామి, పి సుధాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మాటూరి రాజ్‌కుమార్, పి నవాజ్‌రెడ్డి, నాగరాజు, శెట్టి, అజీమ్, మున్నా, అలీ, అక్బర్, హాజి, శివశంకర్‌స్వామి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సతీష్‌పై నోరుపారేసుకుంటే తగిన బుద్ధిచెపుతాం

**బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్**



మాట్లాడుతున్న పరశురామ్

**హుస్నాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ ప్రాంతంలోని భూములను సస్యశ్యామలం చేయాలనే తలంపుతో సాగునీరు అందించేందుకు ట్రయల్‌రన్‌చేసిన ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌పై కొంతమంది అవాకులు చెవాకులు పేలితే తగిన బుద్దిచెబుతామని బిఆర్‌ఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ తీవ్రంగా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో బిఆర్‌ఎస్ కమిటీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి తమ బృందంతో ప్రాజెక్టును సందర్శించి నిర్వాసితులను కలుసుకుని మాట్లాడారు. భూ నిర్వాసితులకు న్యాయం చేసే క్రమంలో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పరిహారం అందించేలా కృషి చేస్తూ మంత్రి హరీష్‌రావును ఒప్పించి ఓవైపు భూనిర్వా సితులకు అనా య్యయం జరగకుండా ఉండేందుకు సతీష్‌కుమార్ పాటుపడుతుంటే కుహనా వ్యక్తులు పూర్తిగా దిగ జారి మాట్లాడటంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. అమాయక రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపు కునేందుకు వారిని గ్రీన్‌ట్రిబ్యునల్‌లో పిటిషన్ వేయించి కాలయాపన జరిగేలా కుట్ర పన్నిన విపక్ష పార్టీల అడుగులకు మడుగులు వొత్తేలా వ్యవహ రిస్తూ ప్రాజెక్టు పూర్తయితే తమకు ఇక రాజకీయ భవితవ్యం ఉండబోదని తెలిసి ఇలాంటి కుట్రకు పాల్పడుతున్నారని ఇదే తంతును భవిష్యత్తులో కొనసాగించిన పక్షంలో వారికి తగిన బుద్ది చెప్పేం దుకు బిఆర్‌ఎస్‌వి విభాగం వారికి మనుగడలేకుండా ప్రత్యక్షదాడులకు సైతం వెనకాడబోమని హెచ్చరిం చారు. ప్రాజెక్టును సందర్శించిన వారిలో బిఆర్ ఎస్‌వి హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు గందె చిరంజీవి, నాయకులు బోయిని మనోజ్, పుల్లూరి శ్యామ్, గద్వాల పవన్,, చిట్యాల సంపత్, ఎర్రవల్లి



వైద్యాధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

## దుబ్బాక వంద పడకల ఆస్పత్రిలో త్వరలో రోగులకు డయాలసిస్ సేవలు : ఎమ్మెల్యే

**దుబ్బాక, జనవరి 22, ప్రభాతవార్త:** దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రిలో త్వరలో డయాలసిస్ సేవలు అందుబాటులో ఉంటాయని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. ఆదివారం దుబ్బాకలో ఉన్న వంద పడకల ఆస్పత్రిని ఎమ్మెల్యే రాఘునంధన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సదుపాయాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో ఏవైన సమస్యలు ఉన్నయా అని ఆస్పత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన సౌకర్యలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ నెల 28వ తేదిన డయాలసిస్ సేవలును మంత్రి హరీష్ రావుతో కలసి ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ హేమరాజ్ సింగ్, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, సుంకోజి ప్రవీణ్ కుమార్, బిజెపి నాయకులు కిష్టంగారి సుభాస్ రెడ్డి, దూలం వెంకట్ గౌడ్, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి తోడ్పాటు

**దుబ్బాక, జనవరి 22, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణంలో చేర్వాపూర్ గ్రామంలో పేద కుటుంబానికి చెందిన పిట్ల వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న సామాజిక ప్రజా సేవకురాలు ఇందుప్రియాల్ అంగన్‌వాడి టీచర్ మహమ్మద్ సుల్తాన ఉమర్ ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక తోడ్పటు అందించారు. మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి వీరి కుటుంబాన్ని ఆదుకోవలని కోరారు. వీరి వెంట మూర్తి నరేష్ రెడ్డి, యాదగిరి, ఎల్లం, హరీష్, వంశీ, నరేందర్, మహమ్మద్ ఉమర్, ఇమ్రాన్, ఇతియాజ్ తదితరులు ఉన్నారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్



నియామకపత్రం అందుకుంటున్న శ్రీకాంత్

**వెల్దుర్తి, జనవరి 22 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మండలానికి చెందిన శ్రీకాంత్ పటేల్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, నర్సాపూర్ అసెంబ్లీ యూత్ అధ్యక్షులు రియాజ్, జనరల్ సెక్రటరీ ప్రేమ్‌ల ఆధ్వర్యంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తికి చెందిన శ్రీకాంత్‌ను మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికోవడం జరిగిందని వారు వివరించారు. ఎన్నికైన శ్రీకాంత్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తదితరులు

**నర్సాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణంలో జిల్లా అఖిల బారత యాదవ మహసభ నూతన 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు గంధి మల్లేష్‌యాదవ్ పాల్గొనగా ఈ నూతన క్యాలెండరను మురళీయాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, కౌన్సిలర్ గోడ రాజేందర్ యాదవ్, మల్లేష్యయాదవ్, రవి యాదవ్, ఎర్రగొల్ల రమేశ్‌యాదవ్, దేవేందర్ యాదవ్, శ్రీశైలంయాదవ్, లక్ష్మణ్‌యాదవ్, నవీన్ యాదవ్ పాల్గొన్నారు.

## నారాయణపూర్‌లో బిజెపి జెండావిష్కరణ

**నర్సాపూర్, జనవరి 22.ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ఆదివారం బిజెపి జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్నరమేశ్‌గౌడ్, కౌన్సిలర్ గోడ రాజేందర్, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌తోపాటు బిజెపి నాయకుల సమక్షంలో గ్రామంలో బిజెపి జెండాను ఆవిష్కరించారు అదేవిదంగా గ్రామంలోని పలువురు ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. ఈసందర్బంగా పార్టీలో చేరిన వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బిజెపి పార్టీని గ్రామగ్రామాన పటిష్టవంతం చేయడానికిగాను పార్టీ జెండాలను ఆవిష్కరించి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. దీంతో బిజెపి పార్టీకి గ్రామాల్లోమంచి స్పందన లబిస్తుండగా పలువురు బిజెపి పార్టీలో చేరడానికి ముందుకు వస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో గ్రామాల్లో సైతం బిజెపి పార్టీ బలోపేతం అవుతుందన్నాధీమాను వారు వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షులు పోతురాజు అనిల్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కుమార్, మండల కార్యదర్శి నాగేశ్‌గౌడ్, నారాయణపూర్ భూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, లింగాపూర్ భూత్ అధ్యక్షులు శ్రీకాంత్, గొల్లపలి భూత్ అధ్యక్షులు చాకలి ఉదయ్ ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపూర్ లో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించిన బిజెపి నాయకులు

## బాధిత కుటుంబాలను ఆదుకున్న జడ్‌పిటిసి మహేష్‌గుప్త

**మెదక్, జనవరి 22 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన మూడు బాధిత కుటుంబాలను స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త ఆర్థిక సహాయం అందజేశాడు. గుండ్లపల్లి గ్రామానికి చెందిన బోళ్ల శాంతమ్మ ప్రమాదవశాత్తు చనిపోవడంతో ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం కల్పించి రూ. 5 వేలు అందించారు. అదేగ్రామానికి చెందిన అక్కిపల్లి మహేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతడి కుటుంబానికి రూ. 5 వేలు, నిత్యావసర సరుకులు అందజేశారు. గుండ్లపల్లి గ్రామానికి చెందిన హరిజన్ బాలయ్య కాలు ప్రమాదవశాత్తు విరిగిపోయింది. అతడి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా దొంతి గ్రామానికి చిలుకమర్రి యాదగిరి మరణించడంతో అతని కుటుంబానికి రూ. 5 వేల రూపాయలు అందజేశారు. కాగా దొంతి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త వారుగి కాంతం భార్యకు ప్రభుత్వం నుండి మంజూరైన రూ.1,22,500 ముఖ్యమంత్రి చెక్కును మహేష్‌గుప్త అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, సర్పంచి కంజర్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచి తాటి కిష్టయ్య, వెంకటేష్‌గౌడ్, బోళ్ల సత్తయ్య, సదానందం, మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్ల సత్యనారాయణ, బొద్దుల భిక్షపతి, షఫీయోద్దీన్, వంజరి కొండల్, గంగం శ్రీనివాస్‌గుప్త, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## శివ్వంపేటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**మెదక్, జనవరి 22 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన శివ్వంపేటలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1993-94 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం మండల పరిధిలోని దొంతి శివారులో గల జీవన్ దివ్య గార్డెన్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుకున్న కాలంలో అప్పటి జ్ఞాపకాలను, సరదా ముచ్చట్లను గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు. అప్పటి పూర్వ విద్యార్థులు వారి కుటుంబాలు ఎలా ఉన్నాయని, కుటుంబ సభ్యుల యోగక్షేమాలు ఎలా ఉన్నాయని అడుగుతూ జీవిత విశేషాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చాలా సంవత్సరాలకు అందరం కలిసి కుటుంబ సమేతంగా ఒకే వేదికపై కలవడం ఆనందంగా ఉందని, ఈ మధుర స్మృతులు జీవితాంతం గుర్తుంటాయని వారు అన్నారు. సమ్మేళనం అనంతరం పూర్వ విద్యార్థులందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చానాయక్‌తో పాటు అప్పటి ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ చైరెపర్సన్**

**కౌడిపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన మెదక్ వాస్తవులు ఎండి నదీమ్ ఖాన్ నెలకొల్పిన కేర్ నర్సింగ్ హోమ్‌ను ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కాగా ఆసుపత్రి వైద్య సిబ్బంది సునీతా రెడ్డి, మదన్‌రెడ్డిలకు శాలువాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ చంద్రారెడ్డి, కౌడిపల్లి ఆత్మ కమిటీ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి, జడ్‌పిటిసి కవితా అమర్‌సింగ్, ఎంపిపి దలావత్ రాజునాయక్, కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ హైమద్, ఎంపిటీసిల ఫోరమ్ అధ్యక్షులు గుంజరి ప్రవీణ్‌కుమార్, చిలిపిచెడ్ వైస్ ఎంపిపి విశ్వంభర్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్లురెడ్డి, కౌన్సిలర్ ఆశోక్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సార రామాగౌడ్, యూత్ అధ్యక్షుడు చంద్రం క్రిష్ణాగౌడ్, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులు యేల్లం, లింగం గౌడ్, తునికి మాజీ సర్పంచ్ సాయాగౌడు, కేర్ ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ రమేష్, డాక్టర్ అరుణ, వైద్య సిబ్బంది, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



హైదరాబాద్‌లో మంత్రులను కలిసిన ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి తదితరులు

**నర్సాపూర్, జనవరి 22, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజక వర్గానికి పలు అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వాలని కోరుతూ ఆదివారం హైద్రాబాద్ లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని అదేవిదంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబల్లి దయాకర్‌రావు ను నర్సాపూర్ ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈసందర్బంగా మంత్రులకు నర్సాపూర్ నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టవల్సి ఉందని ఈమేరకు నర్సాపూర్ నియోజకవర్గంలోపలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని మంత్రులను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి కోరారు. ఇందుకు స్పందించిన మంత్రులు మల్లారెడ్డి, ఎర్రబల్లి దయాకర్ రెడ్డి నిధులు మంజూరుకు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలోఎమ్మెల్యే మదన్‌రెడ్డి తో పాటు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## బాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, జనవరి 22, ప్రభాతవార్త:** మండల పరిధిలో వివిధ గ్రామాలలో బిజెపి సినియర్ నాయకులు తాళ్లపల్లి రాజశేఖర్ ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. చందంపేట గ్రామానికి చెందిన పూజ, బాలక్రిష్ణలు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. కామారం తండాలో దుర్గామాత విగ్రహాన్ని అందిస్తానని, ఆదే గ్రామానికి చెందిన వికలాంగుడైన తరుణ్ కుమార్‌కు ఆర్థిక సహాయాన్ని అందించి, ట్రై సైకిల్‌ను అందిస్తానని హామినిచ్చారు. గవ్వలపల్లి గ్రామానికి చెందిన చాన్ పాషా నివాస పూరిల్లు ఇటీవల దగ్ధం అవగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. మల్లుపల్లి గ్రామానికి చెందిన చౌదరిపల్లి నర్సింలు నివాస పూరిల్లు దగ్ధం అవగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు, భాజాపా నాయకులు నర్సింలు, దశరథం, రామ్‌నరేష్, మహేష్, బాబు, మధు, గణేష్, శ్రీను, నర్సింలు, కరుణాకర్, దాసు, స్వామి, నారాయణ, సత్యనారాయణ, అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గోన్నారు.



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

## ఆటల పోటీల్లో గెలుపు ఓటములు సహజం

**నంగునూర్, జనవరి 22, ప్రభాతవార్త :** ఆటల పోటీల్లో గెలుపు ఓటమి సహజమని ఓటమిని స్పూర్తిగా తీసుకొని గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గట్లమల్యాల గ్రామంలో సంక్రాంతి పండుగ రోజు జిఎంఈఏ ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు రాష్ట్ర అయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి అర్థిక సహాయంతో మొదటి బహుమతిగా 5 తులాల వెండి, రెండో బహుమతిగా మూడు తులాల వెండి, మూడో బహుమతిగా రెండు తులాల వెండి అందజేశారు. అలాగే అదివారం జిఎంఈఏ అధ్వర్యంలో గ్రామంలోని యువకులకు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన యువకులకు మొదటి బహుమతిగా రూ.2 వేలు, రెండో బహుమతిగా రూ. వెయ్యి ఎడ్ల సోమిరెడ్డి గట్లమల్యాల ఉద్యోగుల సంఘం ప్రతినిధుల చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ తిప్పని రమేష్, వైస్ ఎంపిపి రేణుక వేణుగోపాల్‌చారి, పిఏసిఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, చిలుక వెంకటయ్య, తిప్పని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి మండల కార్యవర్గం ఎన్నిక

**ఝరాసంగం, జనవరి 22, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా షేఖ్ ఇసాం హైమద్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి ప్రేమ్‌కుమార్, జిల్లా మైనార్టీ కో-కన్వీనర్ మహమ్మద్ జుబేర్, నియోజకవర్గ ఇంచార్జి షేఖ్ ఇక్బాల్, అసెంబ్లి ప్రధాన కార్యదర్శి ఎం పద్మారావు, కోహీర్ మండల అధ్యక్షులు మహమ్మదన మునువార్ పటేల్, మొగుడంపల్లి మండల అధ్యక్షులు సునీల్ నాయక్, జహీరాబాద్ మండల ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, గోపాల్, బి శ్రీనివాసన పాల్గొన్నారు.

## మత్స్య సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట

**నంగునూర్, జనవరి 22, ప్రభాతవార్త :**



వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మత్స్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర అయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. అదివారం జిల్లా మత్స్యశాఖ అధికారి మల్లేశం అధ్వర్యంలో మండల కేంద్రంలోని మైసమ్మ చెరువులో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అర్హులైన మత్స్య కార్మికు లకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించారు. నంగు నూర్ 159, ఘనపూర్ 12, కోనాయిపల్లి 43 గ్రామాల్లోని మత్స్యకారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఆదేశాలమేరకు నియోజకవర్గంలోని నంగునూర్ మండలానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. నీటి విస్తీర్ణం పెరగడంతో 18 యేండ్లు నిండిన ప్రతి మత్స్య కార్మికునికి సభ్యత్వం కల్పించాలన్న ఉద్దేశంలో ప్రభుత్వం ఉందన్నారు. వృత్తి పై అవగాహన పెంచు కుంటే జీవనోపాధికి ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కోల రమేష్‌గౌడ్, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు చౌడుచర్ల జయపాల్‌రెడ్డి, నల్ల పోచమ్మ అలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్‌గౌడ్, సిరిసిల్ల డిఎఫ్ఓ శివప్రసాద్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్‌రంగం, కార్యదర్శి ధర్మ, మండల అధ్యక్షులు పిల్లి నారాయణ, ఉపాధ్యక్షులు గౌరవేని స్వామి, కార్మికులు సొప్పరి సాయిలు, గౌరబోయిన కనకయ్య, నర్సింలు, కొండిల్ల రాజు, కనకరాజు, ప్రశాంత్, మహేందర్‌రెడ్డి, కనకయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కూడవెల్లికి పోటెత్తిన భక్తులు

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), జనవరి 22, ప్రభాతవార్త:**

మాఘమాస్య పర్వధినాన్ని పురస్కరించుకుని అక్బర్‌పేటభూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఆదివారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో ఉమ్మడి మెదక్ జిల్లా, నిజామబాద్ జిల్లా, కరీంనగర్ జిల్లాలకు చెందిన ప్రజలు తరలివచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో జాతరంత జనాలతో కిక్కిరిసి పోయింది. అలాగే సిద్దిపేట రూరల్ సీఐ జానకిరామ్ రెడ్డి, దుబ్బాక ఎస్ఐ మహేందర్, భూంపల్లి ఏఎస్ఐ బిక్యా నాయకులు కలసి జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తుతో పాటు సీసీ కెమెరాల పనితీరును అడిగి తెలుసుకోవాడంతో పాటుగా పార్కింగ్ ప్రదేశాలను, దర్శన ప్రదేశాలను పరిశీలించారు.

కూడవెల్లికి తరలివస్తున్న భక్తులు



## దశరథ్‌ను ఆదుకున్న స్నేహితులు

**సంగారెడ్డి, 22, ప్రభాతవార్త:** చౌటకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో తమతో పాటు చదువుకున్న స్నేహితుడు సోమ దశరథ్ అనారోగ్యంతో నాలుగేళ్లుగా బాధపడుతున్న విషయం తెలుసుకుని స్నేహితులు కలిసి అతడి నివాసానికి వెళ్లి తమవంతుగా 50వేల రూపాయల చెక్కును అందచేశారు. స్నేహితులు కలిసి ఒక ట్రస్టు ఏర్పాటు కు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. స్నేహితుల్లో ఎవరికి ఏ ఆపద వచ్చిన ట్రస్టు ద్వారా ఆదుకుంటామని, మంచి చెడులను స్నేహితులతో అప్పుడప్పుడు పంచుకుంటూ ఉండాలని స్నేహితుల్లో ఒకరైన సిఐ ఆకుల రవికుమార్ సూచించారు. ఉపాధ్యాయులు సైతం తామున్నామంటూ ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు.

**PUBLIC NOTICE**

To take Notice Public at Large my Client **AYSHA SIDDIQUA** W/o.Syed Saajad Ali, Age:55 Years, Occ: House Hold, R/o. H.No.2-5-22/A/G07, Happy home avenue, Upperpally, Pillar No.190 New Airport Road, Attapur, Hyderabad, my Client has lost Original Sale Deed Document No.5449 of 1997 while my Client was travelling in the bus with her bag and baggage. The Said document is pertaining to Sy.No.270/A extent 200 Sq.Yards situated at Rudram Village, Patancheru Mandal, Dist Sangareddy. Who ever trace out the above said document same may be returned to my client address and my Client shall give the suitable completements to the finder.

**Sd/- V.V.PATIL**
**Advocate**
Sangareddy-502 001.
Dist, Medak



నల్ల పోచమ్మ తల్లికి పూజలు జరిపించిన నాగుసాన్‌పల్లి సర్పంచ్ యేల్లం

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం

**కౌడిపల్లి, జనవరి 22, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్లపోచమ్మ ఆలయం మాఘ అమా వాస్య ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. మాఘ మాసం మొదటి ఆదివారం అయినందున నగాన్ సాన్‌పల్లి గ్రామ సర్పంచ్ యేల్లం కుటుంబ సభ్యుల తో కలిసి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఈఓ మోహన్‌రెడ్డి, అర్చకులు అమ్మవారికి ఒడి బియ్యంపోసి, పూజలు నిర్వ హించారు. అనంతరం మొక్కులను తీర్చుకొవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భక్తులు శివసత్తుల విన్యాసాల నడుమ బోనాలను డప్పుచప్పుళ్లతో ఆలయం చుట్టూ ఊరేగించి, అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించి, జంతు బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అమ్మ వారికి ఒడి బియ్యాలు పోసి, కుంకుమార్చనలు చేశారు. కాగా భక్తులకు ఎలాంటి కలగుండా ఈఓ సిబ్బందితో మౌలిక వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో తునికి గ్రామ సర్పంచ్ తలారి సాయిలు, ఉప సర్పంచ్ కొండల్‌రెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు బండి సాయాగౌడు, భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## తిరుమలస్వామి జాతర ఉత్సవ ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు, అధికారులు

**నిజాంపేట, జనవరి 22, ప్రభాతవార్త :** కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా స్వయంభూగా వెలిసిన శ్రీ తిరుమల స్వామి జాతల ఉత్సవాలు ఈనెల 28వ తేదిన ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఇంచార్జి ఎంపిడివో రాజేందర్ ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సదుపాయాలు, పార్కింగ్ రోడ్లు ఏర్పారచామని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ ఆకుల మహేందర్, సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపిటీసీ బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం

**మర్కుక్, జనవరి 22 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన మంగళి రమేష్ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎంపిపి పాండుగౌడ్ బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా అతడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి అండగాఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు మర్కుక్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ, కొత్వాల రాజు, మేకల రమేష్, శంకర్, కనకయ్య ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మేకల కనకయ్య

**మర్కుక్, జనవరి 22 (ప్రభాతవార్త):** మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో నీల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ బిసిసెల్ మండల అధ్యక్షుడు, సేవారత్న అవార్డుగ్రహీత మేకల కనకయ్యముదిరాజ్ ఆదివారం రాములు కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే 50 కిలోల బియ్యంతో పాటు రూ. 3 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు పాములపర్తి కరుణాకర్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్, నర్సింలు, కొట్టాల మహేష్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు జెర్సీలు అందజేత

**బెజ్జంకి, జనవరి 22, ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన నవయువ యూత్ క్రికెట్ అసోసియేషన్ క్రీడాకారులకు ఆదివారం మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరవేణి పోచయ్య అధ్వర్యంలో జెర్సీలను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ క్రీడలు స్నేహపూర్వక సంబంధాలను బలపరుస్తాయన్నారు. మండలంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీలో మండల క్రీడాకారులు విజేతలుగా నిలువాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఐలేని శ్రీనివాస్‌రెడ్డి, మిట్టపల్లి చెన్నారెడ్డి, చెప్యాల శ్రీనివాస్‌గౌడ్, ఐలేని మహేందర్‌రెడ్డి, బొమ్మిడి నరేందర్, మనల రవి, పెద్దోళ్ల శ్రీనివాస్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరం

**కంగ్టి, జనవరి 22 ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని పాత పంచాయతీ ప్రాంగణంలో పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే సురేష్ షెట్కార్ కూతురు డాక్టర్ గిరిజ షెట్కార్ చిన్నపిల్లలకు ఉచిత వైద్య శిబిరాన్ని శివచంద్ర షెట్కార్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లల బరువును కొలిచి ఎత్తుకు తగ్గ బరువు ఉన్నారా, లేదా పరిశీలించారు. చిన్న పిల్లల్లో పౌష్టికాహార లోపాలను గుర్తించి తల్లిదండ్రులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం డాక్టర్ గిరిజ షెట్కార్ మాట్లాడుతూ నా ప్రాంత ప్రజలకు నేను చదువుకున్న చదువు ఉపయోగపడాలని ఆయా మండలాల్లో వారానికి ఒక్కరోజు చిన్న పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే యువ నేత సాగర్ షెట్కార్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలకు మాకు చాలా సత్సంబంధాలు ఉన్నాయని, ఎవరు కూడా అనారోగ్యంతో బాధ పడొద్దని, వీలైనంత వరకు ప్రజలకు ఉచితంగా వైద్య చికిత్సలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల సీనియర్ నాయకులు నాగనాథ్ మాస్టర్, ముకుందానాయక్ తండా సర్పంచి సురేఖ వెంకట్, కంగ్టి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్తి చందర్‌రెడ్డిలు డాక్టర్ గిరిజను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపతి నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ మారుతిరెడ్డి, సంగారెడ్డి మాజీ సర్పంచి శంకర్, భూమ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, లోండె నర్సింలు, అస్సూరే విఠల్, ప్రకాష్, లక్ష్మణ్, విజయ్, తాజోద్దీన్, పాండరి, జీవన్, మొగులప్ప, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

**గుమ్మడిదల, జనవరి 22, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ అని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గుమ్మడిదల గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆదివారం ఉదయం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్థానిక ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యం, అహింస పద్ధతుల ద్వారా దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిన మహోన్నత నాయకుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. నేటి తరాలకు మహాత్మా గాంధీ చరిత్రను తెలియజేసే విధంగా గ్రామపంచాయతీ ఆవరణలో విగ్రహాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రధాన కూడళ్లలో సైతం ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పిటీసీ కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, స్థానిక, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పురప్రముఖులు పాల్గొన్నారు.



మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రినీష్‌రెడ్డి

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**టిఆర్ఎస్ యువనాయకుడు పట్నం రినీష్‌రెడ్డి**

**పెద్దేముల్, జనవరి 22, ప్రభాతవార్త:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తా యని టిఆర్ఎస్ యువనాయకుడు పట్నం రినీష్‌రెడ్డి అన్నారు. పెద్దేముల్ మం దలం మంబాపూర్‌లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సునితామహేందర్‌రెడ్డి అధ్వ ర్యంలో నిర్వహించిన వాలిబాల్ టోర్నమెంటును ఆదివారం పట్నం రినీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రినీష్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యాన్ని కలిగిస్తాయని అన్నారు. అంతేగాకుండా క్రీడలతో స్నేహసంబందాలు బలపడుతాయని అన్నారు. క్రీడాకారులలో దాగి యున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. వాలిబాల్ టోర్నమెంటులో 16 జట్లు పాల్గొన్నాయని నిర్వహకులు యంపిటిసి వై.శ్రీనివాస్, హర్షవర్ధన్‌రెడ్డి, అక్రమ్,కిరన్‌లు తెలిపారు. మొదటి బహుమతి 10 వేలు,రెండవ బహుమతి 5 వేలు, బెస్ట్ షూటర్, బెస్ట్ డిఫెం డర్, బెస్ట్ లిఫ్టర్‌లకు ఒక్కొక్కరికి రూ.500 అందజేయనున్నట్లు తెలిపారు. మారెపల్లి సర్పంచ్ పి.బలవంతురెడి,సాకలి దత్తు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**ఎస్ఐ అబ్దుల్ రవూఫ్**



పోలీసుల అదుపులో ఇసుక ట్రాక్టర్

**పెద్దేముల్, జనవరి 22,ప్రభాతవార్త:** అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్న సంఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని రెగొండి, తాండూరు మండలంలోని బిజ్జారం వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్ట ర్ నెం: టిఎస్05యుబి 4213 ను ఏస్ఐ ఆదేశాల మేరకు విధుల్లో ఉన్న పోలీసులు మంబాపూర్ సమీపంలో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అను మతులు లేకుండాఅక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వెలుగులోకి వస్తున్న క్రీడా కుసుమాలు

**డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి**



బంగారుపతకం సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుల్కచర్ల, జనవరి22, ప్రభాతవార్త;** పల్లె టూర్లలో పుట్టి రాష్ట్రాలను దాటి దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా క్రీడా కుసుమాలు వెలుగులోకి వస్తున్నారని డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,మండల పార్టి అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో ఫెన్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పథకం సాదించిన విద్యార్థి కొడుదూటి పార్థసారధిని కాంగ్రెస్ పార్టి ఆద్వర్యం లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబమయిన కొడుదూటి పెంటయ్య కుమారుడు పార్థసారథి తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల హకీంపేటలో విద్యనభ్యసిస్తున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్‌లో నిర్వహించిన అండర్ 14 ఫెన్సింగ్ విభాగంలో బంగారు పథకం సాదించి పాఠశాలకు కుల్కచర్ల గ్రామానికి మంచిపేరు తీసుకువచ్చాడని తెలిపారు. పల్లెటూర్లో పుట్టినా పట్టుదలతో క్రీడా పాఠశాలకు చేరి ఈ ఘనత సాదించడం గొప్ప విషయమని వారు తెలిపారు. సామాన్య రైతు కుటుంబమయినా తమ పిల్లలను ఉన్నత శిఖరాలు చేరే విధంగా ప్రతి తల్లిదండ్రులు చేయూతను అందించాలని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆనందం ముదిరాజ్,మాజీ ఎంపిపి అంజిలయ్యగౌడ్,ప్రదాన కార్యదర్శి గోపాల్‌నాయక్,జిల్లా నాయకులు ప్రేమ్ ప్రకాష్‌రెడ్డి,రజక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి మోత్కూరి వెంకటేష్,ఎస్ఎఫ్ఐ వెంకట్,బూత్ ఎన్‌రోల్‌మెంట్ నాగని అంజనేయులు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీనివాస్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**-యుటీఎఫ్ నాయకులు రాజశేఖర్,గౌరారం గోపాల్**

**బొంరాస్‌పేట్,జనవరి22,ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులను బొంరాస్‌పేట్ మండల టీఎస్ యుటీఎఫ్‌శాఖ నాయకులు రాజశేఖర్,గౌరారం గోపాల్ ఖండిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు 317 జీఓ ద్వార స్థానికత కోల్పోయిన వారికి న్యాయం చేయాలని శనివా రం నాడు డిఎస్ఈ వద్ద చేపట్టిన మౌనదీక్ష సందర్భంగా అరెస్టు చేయడమేకాక వారిని పోలీస్‌స్టేష న్లకు తరలించారని,సమస్యలను విన్నవిస్తున్న సమయంలో విద్యాశాఖ సంచాలకులు వ్యక్తిగతంగా టార్గెట్‌చేస్తూ మాట్లాడటంను ఖండిస్తున్నామన్నారు. అరెస్టు చేసిన ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ తమ హక్కుల కోసం పోరాటం చేయాల్సి వస్తుందని వారు అవేదన వ్యక్తం చేశారు. 317 జీఓ ద్వార నష్టపోయిన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని,వారికి ఇప్పుడు చేపట్టనున్న బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌లో భాగంగాపదోన్నతుల ద్వార ఏర్పాడిన ఖాళీలతోపాటు దామాషా ప్రకారం ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు పంపించే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులను ఇచ్చి వారికి న్యాయం చేయాలన్నారు. అప్పటి వరకు జీరో సర్వీస్‌ను పరిగణలోకి తీసుకోని ప్రస్తుత బదిలీల్లో అన్ని స్థానాలను ఖాళీలుగా చూపించి అందరికి ఆవకాశం ఇవ్వాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కబర్‌స్తాన్‌కు స్థలం కేటాయించాలి

**మేడ్చల్, జనవరి 22. ప్రభాతవార్త :** మేడ్చల్‌లోని ముస్లిం మైనార్టీ వర్గానికి కబర్‌స్తాన్‌కు స్థలాన్ని కేటాయించాలని, అదే విదంగా షాదిఖానా మంజూరి చేయాలని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డిని మేడ్చల్ మైనార్టీ సోదరులు కోరారు. గతంలో హామి ఇచ్చిన ప్రకారం వెంటనే అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మహబూబ్ అలీ, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ రఫీక్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబేద్ యూసుఫ్, కమల్, అశ్రఫ్, తాజ్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మేడ్చల్ ముస్లిం సోదరులు

# నందీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

**ఘనంగా ప్రగతి నివేదన యాత్ర**



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే,ప్రశాంత్ కుమార్‌రెడ్డి,టిఆర్ఎస్ శ్రేణులు

**యాచారం,జనవరి22,ప్రభాతవార్త** కోరిన మొక్కులు తీర్చేవాడు నందీశ్వరుడు అంటు తండ్రి నమ్మిన శివున్ని తనయుడు నమ్ముతు నందివనపర్తి నందీశ్వరాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆదివారం మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి ప్రగతి నివేదన యాత్రను ప్రారంభించారు. గడిచిన మూడు పర్యాయాలు ఎమ్మెల్యే మంచిరెడ్డికిషన్‌రెడ్డి యాచారం మండల పరిదిలోని నందివపనర్తి నందీశ్వరాలయంలో ప్రథమంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల శంఖారావం చెపట్టారని అందువలననే మూడు సార్లుగా గెలిచినట్లు అయన అనుచరులు అందరు బావిస్తున్నారు. ఉదయం గం10.30ని అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అలయ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య నాయకులు పాల్గొని మాట్లాడారు. సభ ఏర్పాట్లు బిఅర్ఎస్ పార్టి మండల అద్యక్ష కార్యదర్శిలు కర్నాటి రమేష్‌గౌడ్,పాశ్చభాష, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి,సర్పంచ్ ఉదయశ్రీ,మాజి సర్పంచ్ వర్త్యవత్ రాజునాయక్, ఉపసర్పంచ్ ముదేడ్ల గోవర్ధన్‌రెడ్డిలు ముందుండి నడిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సుమారు అన్ని గ్రామాలలో సమగ్ర అభివృద్ధి జరిగిందని అన్నారు. సంక్షేమ పథకాలు అన్నివర్గాల ప్రజలకు,అర్హులందరికి చేరేల ప్రభుత వ్ం సంకల్పించి మద్య వర్తులు లెకుండా అందిస్తుందని అన్నారు. దేశం గర్వించదగ్గ సంక్షేమ పథకాలు కేసిఅర్ ప్రవేశపెట్టి రైతుల పెన్నిదిగా మారారని పెర్కోన్నారు. బిఅర్ఎస్ పార్టి దేశంలో రాష్ట్రంలో తీరుగులేని శక్తిగా అవతరించనుందన్నారు. సభలో సుమారు 3వేల మంది నాయకులు కార్యకర్తలు హజరైనారు. సభ అనంతరం నాయకులు కార్యకర్తలు బిఅర్ఎస్ శ్రేణులు భోజనాలు ముగించుకోని నందివనపర్తి గ్రామంలో పాదయాత్ర ప్రారంభించారు. గ్రామంలో గడప గడపకు తిరిగి గ్రామంలోని సమ స్యలు తెలుసుకోని వారికి బరోసా కల్పించారు. పాదయత్రగా వెళ్ళిన మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి గ్రామంలోని మహిళలు మంగళ హారతితో ఘనస్వాగతం పలికారు. వృద్దులు వారి సాదక బాదకాలను అయనతో పంచుకున్నారు. ఈ కార్య క్రమంలో బిఅర్ఎస్ పార్టి సీనియర్ నాయకులు క్యామ మల్లేష్,ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటి చైర్మన్ చంద్రయ్య,మాజి చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఇబ్రహింపట్నం నగర పంచాయతి చైర్మన్ శ్రావంతి,జిల్లా సింగిల్ విండో వైస్ చైర్మన్ కోత్తకుర్మ సత్తయ్య,యాచారం పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజెందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య,మండల రైతు సమన్వయ సమతి చైర్మన్ కోంగళ్ళ జోగిరెడ్డి,కాజుమహ్మద్, మండలి గోపాల్,సంగెం రాజు,సర్పంచ్‌లు సంతోష మల్లేష్,సంతోషరమేష్, బండిమీది కృష్ణ,అరుణమ్మపాండురంగారెడ్డి, చిగురంత శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు మోరుగు శివలీలరమేష్,ఇస్రాత్‌బేగం సుభా ని, వార్డు సభ్యులు,అయా గ్రామల బిఅర్ఎస్ పార్టి గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా శ్యామల మాతాంగీ నవరాత్రి ఉత్సవాలు

**యాచారం,జనవరి22,ప్రభాతవార్త**

విధ్యార్థుల వికాసం కోసం విధ్యార్థుల భాగస్వామ్యంతో నిర్మతమైన అలయంలో విధ్యార్థులు సంపూర్ణ వికాసం కాంక్షిస్తు శామలా మాతంగి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు అలయ వ్యవస్థాపకులు సదావెంకట్‌రెడ్డి అదివారం తెలిపారు. పుణ్యాహవచనము,గణపతి పూజ,అమ్మవారి అరాధన,కంకణదారణ కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ నేల 26 వ తెది నుండి వసంత పంచమి రోజున సామూహిక అక్షరాభ్యాసం,సరస్వతి హోమం,సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ నిర్వహించనున్నట్లు పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞానసరస్వతి అయల వ్యవస్థాపకులు సదావెంట్‌రెడ్డి,పురోహితులు మేడిపల్లి రాఘవెంద్ర శర్మ, అంజయ్యగుప్త,నిఖిల్‌కుమార్‌రెడ్డి,శివకుమార్‌రెడ్డి,మాతృమండలి సభ్యులు దీపిక రాణి,రుద్ర,అనురాధ తదితరులు పాల్గోన్నారు.

# మాజీ ఎంపిపి మామిడి జయశ్రీ ఇక లేరు

**- సంతాపం తెలిపిన రాజకీయ ప్రముఖులు**

**- కన్నీటీ వీడ్కోలు పలికిన ఉమ్మడి మండలాల ప్రజలు**

**నందిగామ జనవరి22,ప్రభాతవార్త :** ఆమే మంచికి మారుపేరు గృహణీగా అటు కుటుంబానికి ...మహిళ నేతగా ఇటు రాజకీయాల్లో వన్నె తెచ్చి ఉమ్మడి మండలాల్లో చరగని ముద్ర వేసుకున్నారు. ఆనతికాలంలోనే ఎదిగి అందరి ఆధారాభిమానాలు చూరగోన్న మాజీ ఎంపిపి మామిడి జయశ్రీ (48) ఇక లేరనే చెదు వార్తను ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఉమ్మడి మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి జయశ్రీ అనారోగ్యం బారిన పడి గత కొన్ని నెలలుగా ఆసుపత్రిలో చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందారు. ఈమె రాజకీయ ప్రస్థానం 2006లో మొదలైంది. అప్పట్లో జరిగిన మండల ప్రాదేశిక పాలక మండలి ఎన్నికల్లో చేగూరు ఎంపిటిసిగా గెలుపొంది రాజకీయాల్లో ఆరంగేట్రం చేశారు. సంచలనాత్మక రాజకీయాలకు తెరలేపడంలో ఆపరచాణక్యునిగా పేరున్న మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి తన సతీమణి జయశ్రీని ఎంపిపి బరిలో నిలిపారు. టిడిపి పార్టీలో ఉన్న ఆయన నాటకీయ పరిణామాల మధ్య ఉత్కంఠ రీతిలో జరిగిన బలప్రదర్శనలో ఎంపిపిగా జయశ్రీని గెలిపించారు. తన భర్త మామిడి శ్యాంసుందర్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ మండల ప్రజాపరిషత్ పాలక వర్గాన్ని సమన్వయంతో పని చేస్తూ మండల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశారు. తమకు రాజకీయంగా అచ్చోచ్చిన చేగూరు గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధికి నాంది పలికారు. ఇరువురు దంపతులు స్వంత ఖర్చులు వెచ్చించి చెగూరులో శ్రీ సాయినాథుని ఆలయాన్ని నిర్మించారు. మంచిపేరు పలుకుబడి ఉన్న ఆమె సాదసీదా నాయకురాలిగా కొనసాగి జనం మెచ్చిన నాయకురాలిగా తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక మాట్లాడుతూ...మృదుస్వబావి అక్క జయశ్రీ సేవలు మహిళాలోకానికే ఆదర్శమన్నారు. ప్రేమ ఆప్యాయతతో నవ్వుతూ పలకరించే అక్క మృతి చెందారన్న వార్తను చెగూరు ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని కంటతడి పెట్టారు. అక్కతో నాకున్న బంధం విడిపోతుందని కళలో కూడా అనుకొలేదని కన్నీరు మున్నీరైయ్యారు. గోప్ప గుణమున్న ఆ మహానీయురాలి పవిత్ర ఆత్మకు శాంతి చెకూరాలని భగవంతుని వేడుకుంటున్నట్లు చెప్పారు. జయశ్రీ మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు,అధికారులు,రియల్ ఎస్టేట్ ప్రతినిధులు,తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె మృతదేహంపై పూలమాలల వేసి ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపాయజేశారు.

# ఛలో నాగర్‌కర్నూల్ తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు



చల్లో బిజినపల్లి వెళ్లిన నందిగామ కాంగ్రెస్ నాయకులు

**నందిగామ జనవరి22,ప్రభాతవార్త :** దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసనగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లిలో జరిగిన దళిత గిరిజన ఆత్మగౌరవ దండోరా సభకు ఆదివారం నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. కాంగ్రెస్ జిందాబాద్...వీర్లపల్లి శంకర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కార్యకర్తలు నినాదాలు చేస్తూ భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో కాంగ్రెస్ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,మేకగూడ సర్పంచ్ పాండురంగారెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ బోమ్మగల్ల నర్సింహ్మా, సీనియర్ నాయకులు పసుల బుచ్చయ్య,పాండు సాములయ్య,సి.కృష్ణా గౌడ్, సూక్యానాయక్,డైరెక్టర్లు రామస్వామిగౌడ్,కుందారం వెంకట్ రెడ్డి,సి.నర్సింలు, తడకల జంగయ్య,మద్దూరి సుధాకర్ గౌడ్,సి.మల్లేష్,సీతారాం,చేగూరు రాజశేఖర్,బుగ్గ శ్రావణ్,తదితరులు భారీ సంఖ్యలో తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

# కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలి

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, జనవరి 22, ప్రభాతవార్త:**

విద్యార్థులు సత్ప్రవర్తనతో రేపటి భావిభారత నిర్దేశకులుగా ఎదగాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని శిశు విహార్ హై స్కూల్‌లో చైర్మన్ అండ్ కరస్పాండెంట్ అనిల్ కె పిల్లై, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ ఆర్ బీనా పిల్లైల ఆధ్వర్యంలో ఘనంగా యాన్యువల్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై, మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలలో కూడా రాణించాలని తెఇలపారు. గురువులకు, స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా పటాన్‌చెరు, కర్దనూర్ బ్రాంచులలో విద్యార్థులకు మంచి విద్యాభ్యాసాన్ని అందిస్తున్న శిషు విహార్ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినీ, విద్యార్థులు చేసిన డ్యాన్సులు, సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, శిశు విహార్ హై స్కూల్‌లో చైర్మన్ అండ్ కరస్పాండెంట్ అనిల్, కె పిల్లై, డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ ఆర్ బీనా పిల్లై, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రె కాపరుల సహకార సంఘ కార్యావర్గం ఎన్నిక

**సంగారెడ్డి మున్సిపాలిటి జనవరి 22,ప్రభాతవార్త:**



నూతనంగా ఎన్నికైన సహకారం సంఘ కార్యవర్గం

సంగారెడ్డి మండలం ఫసల్వాది గ్రామ శ్రీబీరప్ప గొర్రె కాపరుల సహకార సంఘం నూతన కార్యావర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి నరేష్ చక్రవర్తిగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం సభ్యుల సమావేశం నిర్వహించి నూతన కార్యావర్గంను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అధ్యక్షునిగా పుర్ర మల్లేశం,, ఉపాధ్యాక్షులుగా అచ్చిని మల్లేశం,, కార్యాదర్శిగా కల్పగురి రమేష్, డైరెక్టర్లుగా కల్పగురి సురేష్,రాజగిరి నాగరాజు, పుర్ర పద్మలు ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నరేష్ చక్రవర్తిగౌడ్ తెలిపారు.

## పేద మహిళకు ఆర్థిక సహాయం అందజేత

**గుమ్మడిదల, జనవరి 22, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రమైనలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ బదనపురం పెంటమ్మ రెండు కండ్లు కనబడకపోవడం వలన కంటి ఆపరేషన్‌కు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మారాజు, బహుజన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిది చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ అన్న కు సహాయం కోరగా వెంటనే ఆయన స్పందించి మంచి మనసుతో వారికి దవాఖానా ఖర్చుల కొరకు గుమ్మడిదల మండల ఎంఎన్ఆర్ యువసేన సభ్యుల ద్వారా రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారు మధు అన్న కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల ఎంఎన్ఆర్ యువసేన సభ్యులు, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గ్యారల మల్లేష్ ముదిరాజ్, గుమ్మడిదల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దేవుని చెరువు నర్సింలు ముదిరాజ్, కె భద్రయ్య ముదిరాజ్, పి విఠల్ ముదిరాజ్, ఎ ధనుంజయ్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడాస్ఫూర్తితో రాణించాలి

**చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి**

**చేవెళ్ళ, జనవరి 22, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లోని యువకులు క్రిడలను క్రీడా స్ఫూర్తితో రాణించాలని చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి సూచించారు. ఆదివారం చేవెళ్ల మండలంలోని యువకులకు క్రికెట్ కిట్‌లను, క్రికెట్ డ్రెస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు తనవంతు సహయ సహకారాలను నిరంతరం అందిస్తామన్నారు. ప్రతి యువకుడు క్రీడల్లో మంచి ప్రతిభను కనబరుచాలన్నారు. క్రీడలు గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల మద్య మంచి స్నేహసం బందాలు మెరుగుపడుతాయన్నారు. క్రీడాకారులు జిల్లా స్థాయిలో చేవెళ్ల మండలం పెరును తీసుకురావాలన్నారు.

# దేశ అభివృద్ధికి పిఎం మోడీ కృషి అభినందనీయం

**100 మంది బిఆర్ఎస్ నాయకులు బిజెపిలో చేరిక**

**చేవెళ్ళ, జనవరి 22, ప్రభాతవార్త**

దేశ అభివృద్ధికి పిఎం నరేంద్రమోడీ చేస్తున్న కృషి అభినందనీయమని, మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలకు ప్రజలు అకర్షితులై బిజెపిలో చెరుతున్నారని చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం అలూరు గ్రామంలోని బిఆర్ఎస్‌కు,కాంగ్రేస్‌కు చేందిన సుమారు 100 మంది యువకులు బిజెపి తీర్ధం పుచ్చుకున్నారు. ప్రతి ఒక్కరికి బిజెపి కండువాను కప్పి పార్టీలో చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి, కార్యదర్శి అత్తెల్లి అనంతరెడ్డిలు చెర్చుకున్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల మండల బిజెపి అధ్యక్షుడు దేవర పాండురంగారెడ్డి మాట్లాడుతూ పిఎం మెడీ చేస్తున్న అభివృద్ధిని ప్రపంచ అర్ధిక సంస్థతో పాటు వ్యవస్థపక అధ్యక్షుడు సైతం మెచ్చుకున్నారన్నారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి ఇతర దేశాల ప్రతినిధులకు కన్పిస్తుండగా దేశంలోని తెలంగాణలోని నాయకులకు కన్పించకపోవడం విడ్డురంగా ఉందన్నారు. బిఆర్ఎస్ నాయకులకు పచ్చకామెర్లు వచ్చినట్లుగా ప్రవర్తిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కె.క్రిష్ణా, జె.శ్రీనివాస్, కొండకల్లక్రిష్ణా,సారా వెంకటేష్, వీరయ్య, సిహెచ్ వెంకటేష్, గోపాల్,టి.మల్‌రెడ్డి,భాస్కర్,సత్తయ్య, మహేందర్, అనంతయ్య తదితరులు పాల్గోన్నారు.

## గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-కేసారం సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్**

**చేవెళ్ళ, జనవరి 22, ప్రభాతవార్త**

గీత కార్మికులను ప్రభుత్వం అన్ని విదాలుగా ఆదుకోవాలని కేసారం సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం 2023 క్యాలేండర్‌ను ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామితో కలిసి అవిష్కరించారు. ఈ సందర్భంగా కేసారం సర్పంచ్ కాసుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ఇన్సురెన్స్‌ను కల్పించాలని, 55 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి ప్రతి నెల మూడు వెయిల వెతనంను ఇవ్వాలన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో సర్దార్ పాపన్న, ధర్మబిక్షం గౌడ్, ప్రతాప్‌లింగంగౌడ్‌ల విగ్రహాలను ఏర్పాటుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్,గీత పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్‌గౌడ్, ప్రబాకర్‌గౌడ్, ఇబ్రహింపల్లి మల్లేష్, పాండు యదవ్, జిల్లా కార్యదర్శి వడ్డ సత్యనారాయణ, సిపిఐ మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.